Australian Government
Department of Social Services

కుటుంబ హింస మరియు భాగస్వామి వీసాలు

భాగస్వామి వీసా కలిగిన వారు ఆస్ట్రేలియాలో ఉండటం కోసం వేధింపులతో కూడిన సంబంధంలో కొనసాగాల్సిన అవసరం లేదు.

ఆస్ట్రేలియాలో, గృహ మరియు కుటుంబ హింస ఆమోదించబడదు.

భాగస్వామి, కుటుంబసభ్యులు లేదా కమ్యూనిటీలోని ఇతర వ్యక్తులు మీ వీసా స్థితిని మిమ్మల్ని బెదిరించరాదు.

ఒకవేళ మీరు తాత్కాలిక భాగస్వామి వీసా (సబ్ క్లాస్ 300, 309 లేదా 820) ను కలిగి ఉండి, కుటుంబ హింసను ఎదుర్కొంటూ ఉండి, మీ సంబంధం ముగిసినట్లయితే, మీ శాశ్వత భాగస్వామి వీసా (సబ్ క్లాస్ 100 లేదా 801) అప్లికేషన్ ద్వారా కొనసాగేందుకు మిమ్మల్ని అనుమతించే నిబంధనలు ఆస్ట్రేలియన్ ఇమిగ్రేషన్ చట్టాల్లో ఉన్నాయి.

మీరు లేదా మీకు తెలిసిన వారు ఎవరైనా ప్రమాదంలో ఉన్నట్లయితే పోలీసులకు **000** ద్వారా కాల్ చేయండి.

ఆస్ట్రేలియాలో పోలీసులు సురక్షితం మరియు వారిని విశ్వసించవచ్చు.

ఉచిత, గోప్యమైన కౌన్సిలింగ్ మరియు సమాచారం కొరకు, **1800 737 732** ద్వారా 1800 RESPECT కు కాల్ చేయండి.

ఒకవేళ మీకు ఉచిత దుబాషీ(తర్జుమా చేసే వ్యక్తి)కాల్ అవసరం అయితే **131 450** కు కాల్ చేయండి.

ఆస్ట్రేలియా ప్రభుత్వం (Australian Government) ఎటువంటి పరిస్థితుల్లోనూ గృహ మరియు కుటుంబ హింసను సహించదు.

గృహ మరియు కుటుంబ హింసలు చట్టవ్యతిరేక నేరాలు. గృహ మరియు కుటుంబ హింసకు పాల్పడే వ్యక్తి, పురుషుడైనా లేదా స్త్రీ అయినా జైలుపాలు కావచ్చు.

భద్రత లేదా క్షేమానికి భయాన్ని కలిగించడం ద్వారా పురుష లేదా స్త్రీ భాగస్వామిని నియంత్రించాలనే లక్ష్యంతో ప్రదర్శించే ప్రవర్తన లేదా బెదిరింపులు గృహ మరియు కుటుంబ హింస కిందకు వస్తాయి.

ఆస్ట్రేలియాలో గృహ మరియు కుటుంబ హింసను ఎదుర్కొంటున్న ఎవరైనా సపోర్ట్ సర్వీసుల నుంచి సాయాన్ని పొందవచ్చు.

మీ వీసా లేదా ఇమిగ్రేషన్ స్టేటస్‌తో సంబంధం లేకుండా మీరు సాయాన్ని పొందవచ్చు.

ఒకవేళ సంబంధం ముగిసినా లేదా ముగియకపోయినా, దానితో సంబంధం లేకుండా- మీరు సాయాన్ని పొందవచ్చు.

1800 RESPECT అనేది ఆస్ట్రేలియా యొక్క జాతీయ లైంగిక దాడి, కుటుంబ మరియు గృహ హింస కౌన్సిలింగ్ సర్వీస్ (Australia's National Sexual Assault, Family and Domestic Violence Counselling service). ఇది ఉచిత, గోప్యమైన టెలిఫోన్ మరియు ఆన్‌లైన్ కౌన్సిలింగ్ మరియు సమాచారాన్ని అందిస్తుంది. కౌన్సిలర్‌లు మీరు చెప్పేది వింటారు, ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారు మరియు మీ స్థానిక ప్రాంతంలో ఉండే ఇతర సపోర్ట్ సర్వీసులకు మిమ్మల్ని రిఫర్ చేస్తారు.

1800 737 732 కు కాల్ చేయండి లేదా 1800 RESPECT వెబ్‌సైట్ **www.1800RESPECT.org.au** కు వెళ్లండి.

మీకు దుబాషీ(తర్జుమా చేసే వ్యక్తి) కావాలా?

ఉచితంగా **అనువాదం మరియు దుబాషీ సేవలు** (Translating and Interpreting Service—TIS) పొందడం కొరకు **131 450** కు కాల్ చేయండి. ఇతర సర్వీసులతో కమ్యూనికేట్ చేయడానికి TIS మీకు సాయపడగలదు. TIS కౌన్సిలింగ్ అందించదు.

కుటుంబ హింస నిబంధనలకు సంబంధించిన మరింత సమాచారం కొరకు:

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇమిగ్రేషన్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (Department of Immigration and Border Protection) వెబ్‌సైట్ **www.border.gov.au** లోని ఫ్యాక్ట్‌షీటు 38 యొక్క లింక్‌ను అనుసరించండి.